STUDENT STUDY PROJECT

Social Science

GUDIPADU TEMPLE

(Temple of Kakatiya's Period)



Name of the Participants:

1. **M. Durga Prasad, BA Final Year**
2. **A. Nagaraju BA Final Year**
3. **K. Venkateswarlu, BA Final Year**
4. **T. Chandrakala, BA Final Year**
5. **K. Prashanthi, BA Final Year**

Department of History

GOVERNMENT DEGREE COLLEGE PALONCHA

Bhadradri Kothagudem (Dist), Telangana.

⇒. ఉపోద్ఘాతం :- నేటి ఖమ్మం జిల్లాలో ఉన్న పాల్వంచ మండలం పూర్వము పాల్వంచ తొక రెంకరగిరి సంస్థానముగా ప్రసిద్ధి చెందియుండేను. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా విడివడక పూర్వము సంస్థానము ఆరు (6) తాలుకాల పరిధిలో విస్తరించి ఉండేను. ఈ సంస్థాన వైశాల్యము 800 చదరపు మైళ్ళు కాని అటవీ ప్రాంతమగుట వలన జన సంఖ్య తక్కువ. ఆదాయము పరిమితము మొదటగా కాకతీయులకు, ఆ తర్వాత నిజాం ప్రభుత్వమకు సంస్థానాధీనులగా, సామంతులుగా వ్యవహరించిరి. పాల్వంచ సంస్థానాధీనుల ఆధీనమున పాల్వంచ, రేఖపల్లి, భద్రాచలము, ఉర్వాకొప్పేటలు ముఖ్య ప్రాంతములుగా ఉండేను.

⇒. చారిత్రక నేపథ్యం :- లక్ష్మీ :-

గుడిపాడు గ్రామంలో ఉన్న దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించారు. కాకతీయుల శిల్పకళా, వైభవం, కట్టడాలు పూర్వ కాలపు వైభవానికి చిహ్నాలు. ఖమ్మం జిల్లాలో కాకతీయులు నిర్మించిన దేవాలయల్లో ఒకటి. కుసుమంచిలోను, మరొకటి, గార్లలోను, ఇంకొకటి పాల్వంచ మండలం సమీపంలో ఉన్న ఈ గుడిపాడు (రామచంద్రాపురం) గ్రామంలోను కట్టించిన్నారు. ఈ దేవాలయ చరిత్రను, గుడి నిర్మాణాన్ని అందరికి తెలియచేయాలన్న లక్ష్యంతో ఈ విషయాన్ని తీసుకున్నాము.

=> మొదటగా జైన దేవాలయం:-

ఈ దేవాలయం మొదటిగా జైన దేవాలయం. ఎందుకంటే కాకతీయులు ప్రథమంగా జైన మతాన్ని ఆదరించారు. అంతేకాక తెలంగాణా ప్రాంతంలో పశ్చిమ చాళుక్యుల కాలం నుంచే జైన మతానికి విశేష ఆదరణ లభించింది. వేములవాడ, పన్నకొండ, కొలనుపాక, ఓరుగల్లు ప్రసిద్ధి జైన క్షేత్రాలు.

జైన దేవాలయంగా ఎలా చెప్పవచ్చు అంటే ఇక్కడి దేవాలయంలో జైన ముద్రికలు ధ్యానం చేసే ముద్రికలు ఉన్నాయి. దాదాపుగా '30' వరకు జైన ముద్రికలు ఉన్నాయి. అలాగే ఈ దేవాలయ వాస్తు పద్ధతి కూడా జైన దేవాలయాల్లాగా ఉన్నది. ఇదే దేవాలయ నమునా మనకు కరీంనగర్ జిల్లాలోను, వరంగల్ జిల్లాలోని దేవాలయాల్లో కనిపిస్తుంది. మొదటి కాకతీయ రాజులు జైన మతాన్ని ఆదరించి, జైన దేవాలయాలను కట్టించారు. తరువాత వచ్చిన కాకతీయ రాజులు జైన, వైష్ణవ మతాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చే సరికి ప్రజల్లో కూడా శైవ, వైష్ణవ మతాలు పట్ల ఆదరణ చూపారు. ఈ క్రమంలో జైన దేవాలయాలను శైవ, వైష్ణవ దేవాలయంగా మార్చినారు. దానితో గుడిపాడు గ్రామంలోని జైన దేవాలయం కూడా వైష్ణవ దేవాలయంగా స్థానికులు (ప్రజలు) మార్చి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు

దేవాలయాన్ని విస్తరించి పూజలు జరిపించడం ప్రారంభించారు. ఇక్కడ ఉన్న ముర్రేరు వాగుకు అప్పటి కాకతీయుల రాజు నామకరణం చేసారని చరిత్ర చెబుతుంది.

⇒. వైష్ణవ దేవాలయంగా మార్పు :

గుడిపాడులో ఉన్న పెద్ద దేవలయాన్ని వెంకటేశ్వర స్వామి దేవలయంగా మార్చి అందమైన దేవాలయంగా చేసి పూజలు జరిపించడం మొదలు పెట్టినారు.

పాల్వంచ సంస్థానాధిపతులు ఈ దేవాలయాన్ని ముఖ్యమైన దేవాలయంగా భావించి ఉండవచ్చు. ఎందుకంటే ఈ దేవాలయానికి భూములను కేటాయించి అలాగే పూజారులను నియమించినారని స్థానికులు చెబుతున్నారు. ప్రజలు సందర్శనకు వచ్చినప్పుడు ముందుగా ప్రక్కనే ఉన్న ముర్రేరు వాగులో స్నానాలు ముగించి ఆ తరువాత దేవాలయములోకి ప్రవేశించి పూజలు చేసేవారు.

అప్పట్లో భద్రాచలం రాముల వారి దగ్గరకు దూర దూర ప్రాంతాల నుండి వచ్చేవారని తెలుస్తుంది. రైలు మార్గాలు ఉండటం ద్వారా వరంగల్ వీదుగా డోర్నకల్ వచ్చి అక్కడ నుండి ఇల్లెందు వచ్చి, ఇల్లెందు నుంచి నడుచుకుంటూ ఎడ్ల బండ్ల మీద పాల్వంచ వీదుగా వచ్చిన తరువాత ఇక్కడ గుడిపాడు దగ్గర విడిది చేసి రాత్రి పూట ఇక్కడ స్నానం ముచరించి పూజలు చేసి రాత్రిపూట ఇక్కడ ఉండి తెల్లవారు జామున భద్రాచలం వెళ్ళి మళ్ళి తిరిగి వెళ్ళేవారని స్థానికుల ద్వారా తెలుస్తుంది. అలాగే విజయవాడ వీదుగా ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చేవారు భద్రాపాలెం రైల్వే స్టేషన్‌లో దిగి అక్కడ

నుండి ఎర్ర బండ్లు ద్వారా, గడుచుకుంటూ తెప్పూరు, సత్తుపల్లి, దమ్మపేట, ములకలపల్లి మీదుగా పాల్వంచ వచ్చి రాత్రిపూట గడిపి గుడిపాడులో ఉండి పూజా కార్యక్రమాలు ముగించుకొని తెల్లవారుజామున భద్రాచలం వెళ్ళేవారని తెలుస్తుంది. అంటే పాల్వంచ ఒక జంక్షన్ లాగా ఉండటం వల్ల గుడిపాడు దేవాలయం కూడా ప్రసిద్ధి చెందింది.

ఈ దేవాలయంని సందర్శించేవారికి సంస్థానధిపతులు సకల సౌకర్యాలు కల్పించి రాత్రిపూట దొంగల బెడద లేకుండా కాపాడుతుండే-వారని తెలుస్తుంది. అలా బాగా పూజాలు జరుగుతుండగా కాలక్రమేణా దేవాలయానికి క్రమంగా భక్తులు తగ్గిన్నారు. దీనితో ఆ దేవాలయానికి ప్రజలు రావడం తగ్గిపోవడంతో ఆ గుడి పాడుపడిపోయిగ పోయింది. అలా అక్కడ పాడైన గుడి ఉండి గుడిపాడుగా పేరు మార్చారు.

⇒ దేవాలయ వాస్తుశిల్పం :-

ఈ దేవాలయాన్ని కాకతీయుల కాలంలో కట్టించారు. కాబట్టి వాళ్ళ వాస్తుశిల్పకళను ఇక్కడ చూడవచ్చు. దేవాలయ గర్భగుడికి నాలుగు వైపుల నుండి ఒక ఆక్సుతిలా పైకి గుమ్మంటం లాగా నిర్మించటం జరిగింది. ఎదురుగా వసారాలో వరంగల్ లాంటి వేయి స్తంభాల గుడిలోని స్తంభాలను ఇక్కడ ప్రతిష్టించడం జరిగింది. అలాగే వసారా పైభాగం నక్షత్ర ఆకారంలో ఉన్నది. ఈ బయటి రాళ్ళను ఒకే శిలపై అందంగా చెక్కి ప్రతిష్టించటం జరిగింది. వాటిపై అనేకమైన అందమైన పుష్పాలు, ఆకుల రూపంలో స్తంభాన్ని చెక్కటం జరిగింది. వాటిని చూస్తూ ఉండే ఎలా చెక్కిన్నారు. అనే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ దేవాలయానికి ప్రక్కనే యాత్రికులు స్నేహ తీర్థానికి

ఇటుకలతో గదులను నిర్మించడం జరిగింది. తూర్పుపశ్చిమ తోరణాలు ఉన్నాయి. అక్కడ కొన్ని జైన ముద్రలు కూడా ఉన్నాయి. ఇక్కడ లభించిన ఇటుకలను ఈనాం ప్రస్తుతం మనం వాడుతున్న ఇటుకలను ఒక బకెట్లలో శ్రీనివాస కొలనులోని గుట్ట మీద జరిగింది. వెసి రెండు గంటలు పరిక్షించి చూశాం. మేము అయితే ఇప్పుడు తయారు చేస్తున్న ఇటుకలు నీళ్ళలో నాని చిన్న చిన్న ముక్కలుగా విడిపోయిన్నాయి. కాని ఆకాలం నాటి ఇటుకలు చెక్కు చెదరకుండా నీళ్ళలో అలానే ఉన్నాయి. వాటిని మేము గట్టిగా క్రిందికి విసిరివేశాము అయినా గాని అవి పగలలేదు. అంతే ఆ ఇటుకలను బాగా కాల్చి పెద్ద సైజులో నాణ్యతగా తయారు చేసిన్నారు. ఆ గుడి చుట్టు ప్రహరి కూడా నిర్మించడం జరిగింది. ఇక్కడ ప్రముఖంగా మనకు కనిపించేవి స్థానం చేస్తున్నా ముద్రికలు కనిపిస్తున్నాయి.

ఉన్న ఈ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఆదరణ కల్పించడం ద్వారా భక్తులు ఎక్కువగా ఇక్కడకు రావడంతో గుడిపాడులోకి దేవాలయం పాడిపేడి పెరిగింది.

⇒ గుడిపాడు గ్రామంగా నామకరణం:-


దీని అసలు పేరు "రామచంద్రపురం" అయితే ఇక్కడి దేవాలయం పతనం కావడానికి అగ్రవర్ణాల వారు కూడా కారణం గాని

చెబుతున్నారు. స్థానికులు ఎందుకంటే ఆ గుడి చుట్టు ఉన్న ప్రజలు కాయ, లంబాడి, ఆదివాసిలు. తక్కువ కులం వారి దగ్గరికి ఎక్కువ కులం వారు ఈ దేశంలో వెళ్ళని పరిస్థితి ఉన్నది. కాబట్టి అగ్ర వర్ణాల వారు ఒక కల్పిత కథను అల్లి శ్రీనివాస కాలనీలోని గుట్టపై దేవాలయాన్ని నిర్మించి దాని అభివృద్ధి చేయటం జరిగింది. ఆ కథ ఏమిటంటే గుడిపాడులో ఉన్న వెంకటేశ్వర స్వామి అక్కడ సహజ సిద్ధంగా ఉన్న శ్రీనివాస కాలనీ గుట్టపైకి దుకాడు. దానితో వెంకటేశ్వర స్వామి శ్రీనివాస కాలనీ గుట్టపైకి వచ్చేసాడు అని గుడిపాడులో తెలియని చెప్పడం జరిగిందని పాత పాలపించలోని ఒక మహా వృద్ధుడు చెప్పడం జరిగింది.


⇒ముగింపు :-

ఈ దేవాలయంలో ఒకప్పుడు అంగరంగ వైభవంగా పూజలు జరిగేవని స్థానికులు చెబుతున్నారు. కాని ఆ కథ ప్రకారం మరియు వాస్తు ప్రకారం ఈ గుడికి ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం ఉండి ఉంటే ఇంకా బాగా అభివృద్ధి చెంది ఉండేదని అర్చకులు చెబుతున్నారు. వైజాగ్ కాలంలో ఈ గుడి అభ్యున్నతంపై ఎక్కడి ఎత్తులను నరికి వేశారని, అలా నరికి వేయగా మిగిలిన అవశేషాలను స్థానికులు పూజలు చేస్తున్నారు. నిధులు దొరుకుతాయని దొంగలు గర్భగుడిని కూడా త్రవ్వటం జరిగింది.

ఏది ఏమైన శిల్పకళా వైభవం, కట్టడాలు గత కాలపు వైభవానికి చిహ్నాలు. కాని నేడు ఆదరణ కరువై, శిథిలమై, రూపు కోల్పోయిన శిల్పకళా సంపదకు దయనీయ స్థితిలో ఉంది. ప్రస్తుతం ఇక్కడ ఉన్న పరిస్థితులు చూపరులకు ఆవేదనను మిగులుస్తున్నాయి. క్రీ.శ. 1000 సం॥ నాటివని భావిస్తున్నా ఆలయ సముదాయం శిథిలమవ్వతున్న పరిస్థితులు భక్తులను వేదనా భరితులను చేస్తున్నాయి. పూర్వీకులు వ్యయ ప్రయాసల కోర్చి నిర్మించిన కట్టడాలు శిథిలమై పోతున్నాయి. కాబట్టి పురావస్తు శాఖవారు దృష్టిపెట్టి ఆలయాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలి అలాగే ఈ దేవాలయాన్ని ప్రభుత్వం వారు తమ ఆధీనంలోని తెచ్చుకొని పూజారులను, అధికారులను నియమించి మళ్ళీ పూర్వ స్థితిలోకి తేసుకురావలని స్థానికులు భావిస్తున్నారు.




దేవాలయం ఆవల దిన్న జైన ప్రతిమలు.



గుడిపాడు దేవాలయం.



జైన ప్రతిమలు.



దేవాలయాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు